
నేటి దినపత్రిక
# సూర్య
19వ వసంతంలోకి ...
www.suryaa.com
కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
పోలవరం(రంపచోడవరం)జిల్లా
సోమవారం,2 మార్చి 2026
8 పేజీలు

## బాధిత కుటుంబాలకు
# ప్రభుత్వం అండగా ఉంటుంది

వెల్లపాలెం పేలుడు సంఘటన స్థలాన్ని సందర్శించిన పలువురు రాష్ట్ర మంత్రులు
– పేలుడు ఘటన బాధితులకు ప్రభుత్వ ఆర్థిక సహాయ చెక్కులు అందజేత




**కాకినాడ/వేట్లపాలెం,మేజర్‌న్యూస్ :** వేట్లపాలెం బాణాసంచా పేలుడు దుర్ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టడంతో పాటు, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మరింత నిశితమైన భద్రత, పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేస్తామని రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.ఆదివారం ఉదయం హోమ్ మంత్రి అనిత, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరి నారాయణ,కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, బిజేపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ మాధవ్ శనివారం వేట్లపాలెంలో బాణాసంచా పేలుడు సంఘటన స్థలాన్ని సందర్శించి దుర్ఘటనకు దారితీసిన కారణాలను పరిశీలించారు. ఈసందర్భంగా హోమ్‌మంత్రిమీడియాతో మాట్లాడుతూ జరిగిన సంఘటనకు బాణాసంచా తయారీ కేంద్రంయజమాని నిబంధనలకువిరుద్ధంగా అనుమతించిన పరిమాణం కంటే పేలుడు పదార్థాలను నిల్వచేయడం, కార్మిక శాఖలో నమోదు చేసిన వారి కంటె ఎక్కువ మందిని

- తరువాయి 2లో..

# నాడు కల..నేడు నిజం

-గత 30 ఏళ్ల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన మంత్రి సుభాష్
- మంత్రి సుభాష్ కృషితో మసకపల్లి-సుందరపల్లి గ్రామాలకు స్వచ్ఛ త్రాగునీరు
- రూ.60 లక్షలతో రక్షిత నీటి పథకానికి శంకుస్థాపన - ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం
- కోరమండల్ ఇంటర్నేషనల్ సేవలు అభినందనీయం : మంత్రి సుభాష్




**కే.గంగవరం,మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలం మసకపల్లి, సుందరపల్లి గ్రామాల్లో గత 30 ఏళ్లుగా త్రాగునీటి సమస్యతో బాధపడుతున్న ప్రజలకుశాశ్వత పరిష్కారం లభించింది. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సీఎస్ఆర్ నిధులు రూ. 60లక్షలతో నిర్మించనున్న రక్షిత మంచి నీటి పథకానికి శంకుస్థాపన జరిగింది. అనంతరం సుందరపల్లి గ్రామంలో నిర్మించిన ఆర్‌ఓ నీటిశుద్ధి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ, సామాజిక బాధ్యతతో కోరమండల్ ఇంటర్నేషనల్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సీఎస్ఆర్ కింద కాకినాడ వాకలపూడిలో అధునాతన ఆసుపత్రి ఏర్పాటు చేసి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడం శుభపరిణామమని తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గంలో కియా

- తరువాయి 2లో..

## వేట్లపాలెం బాణాసంచా దుర్ఘటన బాధితులకు
# అండగా కూటమి ప్రభుత్వం

-బాధితుల ఇళ్ల వద్దే రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులు స్వయంగా అందజేసిన మంత్రి కందుల దుర్గేష్



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వేట్లపాలెం గ్రామంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.వారిని చూసిమంత్రి దుర్గేష్ చలించిపోయారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ. 20 లక్షల చొప్పున ప్రకటించిన ఎక్స్ గ్రేషియా చెక్కులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ జనసేన పార్టీ ఇంచార్జి

- తరువాయి 2లో..

## అంగన్వాడీల సంక్షేమానికి
# కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**– ప్రభుత్వ విప్ యనమల దివ్య**



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు మరియు ఇతర చిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో పనిచేస్తోందని ప్రభుత్వ విప్ యనమల దివ్య పేర్కొన్నారు. ఆదివారం ఆమె ఒక పత్రికా ప్రకటనను విడుదలచేస్తూ,అంగన్వాడీల సంక్షేమంకోసం ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలను వివరించారు. గతంలో అంగన్వాడీల వేతనాలను రెండుసార్లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆమె తెలిపారు.

**సమయానికి వేతనాలు:** రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, అంగన్వాడీలకు ప్రతి నెల 1వ తేదీనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని, దీనివల్ల వేతనాల ఆలస్యానికి శాశ్వత పరిష్కారం లభించిందని పేర్కొన్నారు.

**మౌలిక సదుపాయాల కల్పన:** అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్ల నిర్మాణం వంటి కనీస వసతుల కోసం రూ. 86.68 లక్షలు విడుదల చేసినట్లు వెల్లడించారు. సుమారు 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్ వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ. 75 కోట్లవ్యయంతో అధునాతన 5జి స్మార్ట్ ఫోన్లను అందించడం జరిగిందన్నారు. అంగన్వాడీల చిరకాలస్వప్నమైన గ్రాట్యుటీ సౌకర్యాన్ని కల్పించామని ఆమె గుర్తుచేశారు.అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేసి, అక్కడ పనిచేసే వారికి టీచర్లుగా పదోన్నతి కల్పించే ప్రక్రియపై ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. అంగన్వాడీలు కోరిన ప్రధాన డిమాండ్లలో ఇప్పటికే 9 అంశాలను ప్రభుత్వం పరిష్కరించిందని, మిగిలిన వేతన పెంపు అంశం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో

- తరువాయి 2లో..

## వాడపల్లి వేంకటేశ్వరుని సన్నిధిలో నలుగురు
# హైకోర్టు న్యాయమూర్తులు!




**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమలోని ఆత్రేయపురం మండలం వాడపల్లి పుణ్యక్షేత్రం ఆదివారం ప్రముఖులతో సందడిగా మారింది. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ గౌస్‌మీరా మొహియుద్దీన్, జస్టిస్ సుద్దాల చలపతిరావు,జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి మరియు జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్ తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన వీరికి అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. న్యాయమూర్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం వేదపండితులు వారికి ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రముఖుల రాకతో ఆలయ పరిసరాల్లో గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.

# వేట్లపాలెం బాణాసంచా దుర్ఘటన బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

**మొదటిపేజి తరువాయి**

మరియు డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబులతో కలిసి అందించారు. గాలిలో కలిసిన ప్రాణాలు, గుండెకోత మిగిల్చిన విషాదంతో ఆకుటుంబాల కళ్లల్లో గూడుకట్టుకున్న శోకాన్నిచూసి మంత్రి కందులదుర్గేష్ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ప్రమాదంలో మరణించిన సామర్ల కోటకు చెందిన దర్శిపాటి నాని(38), ఏడిద సంపత్ కుమార్ (25), జి.మేడ పాడు గ్రామానికి చెందిన గంపల మంగ(43), గంపల నాగరాజు(45), గూడపర్తికి చెందిన మందపల్లి చిన్ని(44), గొడత మహేష్(41), గొడత వీరవెంకట రమణ(48), కడింపల్లి ధనరాజు (55), పెదబ్రహ్మదేవంకి చెందిన మకర రాఘవమ్మ (55)ల కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వారి గ్రామంలో సభ్యుల ఇంటికి వెళ్లిపరామర్శించి ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్న భరోసా కల్పించారు. వారిని ఆప్యాయంగా దగ్గరకు తీసి ఓదార్చారు. పోయిన



మనుషులను వెనక్కి తీసుకురాలేం కానీ ఆ కుటుంబాలు రోడ్డున పడకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని చెబుతూ వారి తరపున కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని, మీ ఇంట్లో ఒక బిడ్డగా, మీ అన్నదమ్ముడిగా తాను న్నాను.. తమ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని బరువెక్కిన గుండెతో మంత్రి కందుల దుర్గేష్ చెక్కులు పంపిణీ చేయడం పలువురిని కంటతడి పెట్టించింది.. కేవలం చెక్కులు ఇచ్చి వెళ్లడం కాకుండా, ప్రతి ఇంటి లోపలికి వెళ్లి వారి కష్టసుఖాలను మంత్రి దుర్గేష్ అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను విచారించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు, కూటమి కార్యకర్తలు పాల్గొని బాధితులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్,కాకినాడ యంపి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రజాప్రనిధులు పాల్గొన్నారు.

# బాణాసంచా తయారీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పీ విద్య

**– బాణాసంచా తయారీ నిలిపివేత**

**బిక్కవోలు, మేజర్ న్యూస్ :** మండలంలోని బాణాసంచా తయారీ కేంద్రాలను ఆదివారం రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ విద్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కొన్ని నెలల క్రితం వెదురుపాక శివారు సావారం గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం సంభవించి చాలామంది ప్రాణాలు కోల్పోయారు. ఆ దురదృష్టకర సంఘటన ఇంకా మనం మర్చిపోలేదు. మొన్న వేట్లపాలెంలో బాణాసంచా కేంద్రంలో విస్ఫోటనంతో సుమారు 23 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ వరుస ప్రమాదాలు ఇందుకు జరుగుతున్నాయో అర్థం కావడం లేదు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించడం వల్ల లేదా బాణాసంచా కేంద్ర నిర్వాహకులు అజాగ్రత్తగా వ్యవహరించడం వల్లనో తెలియదు గాని అగ్ని ప్రమాదాల వల్ల అనేకమంది కార్మికులు చనిపోతున్నారు. మన అధికారులు కూడా చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. వేట్లపాలెం లో జరిగిన బాణాసంచా కేంద్ర అగ్నిప్రమాదం దృశ్య జిల్లాలోని అన్ని బాణాసంచా కేంద్రాలను తనిఖీ చేసి అప్రమత్తం చేస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం డి.ఎస్.పి, విద్య, అనపర్తి సీఏ వి ఎల్ వి కే సుమంత్, రాజమహేంద్రవరం డిటిసి



ఇన్స్పెక్టర్ ఆర్ సుబ్రహ్మణ్యేశ్వర రావు, బిక్కవోలు ఎస్సై వి రవిచంద్ర కుమార్ మరియు రెవిన్యూ, ఫైర్ అధికారులు కలిసి తనిఖీలు నిర్వహించి, బాణాసంచా తయారీదారులుగాని, అమ్మకుందారులు గాని తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకు బాణాసంచా తయారీ నిలిపివేయాలని, అమ్మకాలు కూడా నిలిపివేయాలని నోటీసులు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాణాసంచా తయారీ కేంద్రంలోను, మనసంచా విక్రయించే చోట అధికారులు తెలిపిన ప్రకారము తగిన జాగ్రత్తలు తీసుకొని వ్యవహరించాలని, ఎవ్వరైనా అప్రమత్తంగా వ్యవహరిస్తే వారి లైసెన్సులు రద్దుచేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# ఇల్లు ధ్వంసం అయిన ప్రాంతాలు పరిశీలించిన ఏంపి, ఎమ్మెల్యేలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం వేట్లపాలెం ప్రమాద ఘటనకు సంబంధించి భారీ పేలుళ్ల కారణంగా సమీప గ్రామంలోని పలు ఇల్లు ధ్వంసం అయిన విషయం విధితమే.కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆదివారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయలు చిన్న రాజప్ప తనయుడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగ్‌లు ధ్వంసం అయినా పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లను వారు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఇసుక, కంకర అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు

**– గత రెండు రోజుల్లో 25 వాహనాలు సీజ్ – కేసులు నమోదు**

**– జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి డి.ఫణిభూషణ్ రెడ్డి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో అక్రమంగా ఇసుక, కంకర మరియు ఇతర చిన్న తరహా ఖనిజాల రవాణాపై గనుల శాఖ ప్రత్యేక దృష్టి సారించిందనీ, అందులో భాగంగా ఫిబ్రవరి 28, మార్చి ఒకటవ తేదీలలో కడియం మండలం పరిధిలో, బొమ్మూరు నుండి వేమగిరి వెళ్లే హైవే మార్గమధ్యంలో పలు ప్రాంతాల్లో రూట్ చెక్ నిర్వహించినట్లు జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి డి.ఫణిభూషణ్ రెడ్డి తెలిపారు. తనిఖీలలో భాగంగా పంగిడి ప్రాంతం నుండి వస్తున్న 12 రోడ్ మెటల్ లారీలు, రంగంపేట నుండి వస్తున్న 8 గ్రావెల్ లారీలు, రాఘవాపురం నుండి వస్తున్న ఐదు ఆర్డినరీ ఎర్త్ రవాణా చేస్తున్న లారీలు గుర్తించబడినట్లు ఆయన తెలిపారు. వాహనాల డ్రైవర్లను మైనింగ్ బిల్లులు చూపించాలని కోరగా, సరైన పత్రాలు చూపలేలేదన్నారు.

దీనితో మొత్తం 25 వాహనాలను స్వాధీనం చేసుకుని భద్రతా నిమిత్తం కడియం పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. మైనింగ్ బిల్లు లేకుండా చిన్న తరహా ఖనిజాలను రవాణా చేయడం ద్వారా ప్రభుత్వ



ఖజానాకు నష్టం కలిగించడం మాత్రమే కాకుండా ఏపీ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్, 1996 (ఞూవీవీజ =బశ్రీవం, 1996) ఉల్లంఘనకూ పాల్పడినట్లవుతుందని తెలిపారు. సంబంధిత వాహన యజమానులు, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఖనిజాలను త్రవ్వడం, తరలించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి హెచ్చరించారు.

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**మొదటిపేజి తరువాయి**

పనిలో పెట్టడం, పర్యవేక్షించాల్సిన శాఖల అధికారులు ఈఉల్లంఘనలు నిర్లక్ష్యంతో ఉపేక్షించడం కారణాలని మంత్రి తెలిపారు. పొట్టకూటి కోసంపనిలోకి వచ్చిన 20 అమాయక కూలీలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే స్వయంగా రాష్ట్రముఖ్యమంత్రిస్వయంగా వచ్చి,జడ్ ప్లస్‌రక్షణను కూడాపట్టించుకోకుండా సహాయ కార్యక్రమాలను పరిశీలించి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించి తక్షణ సహాయాన్ని ప్రకటించారన్నారు. శనివారం జరిగిన సంఘటనలో పర్యవేక్షణ లోపంగా వ్యవహరించిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసి, సమగ్ర విచారణకు ఆదేశించడం జరిగిందన్నారు. ఊరికి దూరంగా కేంద్ర నిర్వహిస్తున్నా, ఎక్కవ ఆర్డర్లు ఉన్నాయని అనుమతించిన పరిమాణం కంటే ఎక్కవ పేలుడు పదార్థాలను నిల్వచేయడం కూడా కారణమని, లాబర్ డిపార్టుమెంట్‌కు తెలిపిన దానికంటే ఎక్కవ సంఖ్యలో కూలీలను యజమాని పనిలో పెట్టుకున్నా అధికారులు పట్టించుకోలేదని ఆమె తెలిపారు. పర్యవేక్షణ లోపం కారణంగా స్థానిక ఆర్డిఓ, జిల్లా అగ్నిమాపక అధికారి, స్థానిక డిఎస్పీ, లాబర్ ఆఫీసర్లను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. తప్పిదం ఎవరిదైనా రోజువారి కూలీ పనిచేసుకుని జీవించే కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వీరందరికీ ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందన్నారు. బాధిత కుటుంబాలకు 20 లక్షలు చొప్పున ముఖ్యమంత్రి సహాయన్ని ప్రకటించారని, ఇళ్లు లేని కుటుంబాలకు ఇళ్లు కట్టించడంతో బాటు, తలిదండ్రులను కోల్పోయిన పిల్లలను చదివించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందన్నారు.

**బాధిత కుటుంబాలకు ఆర్థికసహాయాల పంపిణీ :**

వేట్లపాలెం బాణాసంచా పేలుడు దుర్ఘటనలో మరణించిన వ్యక్తుల కుటుంబాలు ఒక్కక్కరికీ 20 లక్షలు చొప్పున శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆర్థిక సహాయాలను రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేసారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్చార్జి మంత్రి పి.నారాయణ, కార్మికశాఖ మంత్రి వి.సుభాష్,రాజ్యసభ సభ్యులు సానా సతీష్, అమలాపురం ఎంపీ జి.హరీష్ మాథుర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులురామ్‌మాధవ్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వేట్లపాలెం గ్రామానికి చెందిన మృతులు నూకల దేవి,తుంపాల లోవరాజు, సాధనాల సత్యవేణి, గొడత నాని, వల్లూరి రవి, సుకుమల్ల రాఘవ ఇళ్లకు వెళ్లివారి కుటుంబ సభ్యులుకు ఆర్థిక సహాయం చెక్కులను అందజేసారు. అలాగే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ తమ్మల బాబు సామర్లకోట మున్సిపల్ ఆఫీస్ సమీపంలో నివశిస్తున్న బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి ఆర్థిక సహాయ చెక్కులను అందజేసారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి,జిల్లా ఎస్పీ జి.బింధుమాధవ్ పాల్గొన్నారు.

## నాడు కల..నేడు నిజం

**మొదటిపేజి తరువాయి**

మోటార్స్ సహకారంతో రూ.2 కోట్ల వ్యయంతో "డాక్టర్ ఆన్ వీల్స్" వైద్య సేవలు అందించనున్నట్లు ప్రకటించారు. అలాగే ఓఎన్జిసి సహకారంతో సుమారు రూ.5 కోట్లతో గుండె సంబంధిత వ్యాధుల అధునాతన చికిత్సకోసం ఆసుపత్రి నిర్మాణానికి కృషిచేస్తున్నామన్నారు. "నియోజకవర్గంలో ఒక్కరూ గుండెపోటుతో మరణించకూడదనే లక్ష్యంతో ఈకార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం" అని మంత్రి తెలిపారు.గత20నెలల్లో పుష్కరనిధులతో కలిపి రూ.300కోట్లకు పైగా నిధులు నియోజకవర్గానికి తీసుకొచ్చా మని వెల్లడించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛ నీటిని అందిస్తున్న కోరమండల్ ఇంటర్నేషనల్ బృందం వంశీకృష్ణ, పద్మనాభం తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నీటి పథకం గ్రామాల అభివృద్ధికి భగీరథ ప్రాజెక్టుగా నిలుస్తుందని అన్నారు.కోరమండల్ ప్రతినిధిపద్మనాభం మాట్లాడుతూ,మంత్రిసూచనల మేరకు నియోజక వర్గంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా స్థలదాతలు నిమ్మకాయల నాగేశ్వరరావు, నంబూరు శివప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు రవ్వ నాగభూషణం,కాటే సుబ్రహ్మణ్యం, సర్పంచ్ అన్నపూర్ణ కళ్యాణ్, గడ్డం శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మొదటిపేజి తరువాయి**

ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, అంగన్వాడీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని యనమల దివ్య స్పష్టం చేశారు.

# 7వ తేదీన పిఠాపురంలో ఘనంగా మహిళా దినోత్సవం

**– సామూహిక సీమంతపు వేడుక మరియు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్స్ పంపిణీ**
**– మహిళా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన తేజస్వి, ఉమా సుశీల**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** చేయూత స్వచ్ఛంద సంస్థ సర్వ సభ్య సమావేశం రోటరీ చేయూత భవన్ చేయూత వ్యవస్థాపక అధ్యక్షులు డా. రవికుమార్ అధ్యక్షతన కార్యదర్శి అలీమ్, కోశాధికారి నారాయణమూర్తి, బాషాల ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది.

చేయూత వ్యవస్థాపక అధ్యక్షులు డా.మొండి రవికుమార్ మాట్లాడుతూ పిఠాపురంలో ఘనంగా మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించదలిచామని ఆ సందర్భంగా ఈ నెల 7న సామూహిక సీమంతపు వేడుక మరియు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేయదలిచామని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జిల్లా స్థాయి మహిళా కమిటీలను నియమిస్తున్నామని ప్రకటించారు. తొలుత కాకినాడ జిల్లా మహిళా కమిటీని నియమిస్తున్నామని ఆ కమిటీ పేర్లు చేయూత మహిళా విభాగ అధ్యక్షురాలు సురభి శారద ప్రకటిస్తారని డా.రవి చెప్పారు. చేయూత సంస్థ ఏర్పాటుచేసుకున్న 12 విభాగాల ద్వారా ఇప్పటి వరకూ దాదాపు 14 కోట్ల రూపాయలతో ఎంతో మందికి ఎన్నో విధాలుగా సమాజ సేవ చేస్తూ ఉన్నామన్నారు. వీటిలో ముఖ్యంగా క్షతగాత్రులకు రక్తదానం, వైద్య సహాయం, విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ, అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించి చదివించడం,కాకినాడ సర్వజన ఆసుపత్రి వద్ద 1700 రోజులుగా మరియు గత సంవత్సర కాలంగా పిఠాపురం ఆసుపత్రి లో ఉన్న రోగుల సహాయకులకు మరియు గర్భిణీ స్త్రీలకు నిత్యాన్నదానం చేయడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ సమావేశంలో చేయూత మహిళా కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మహిళా అధ్యక్షురాలిగా తేజస్వి, అసోసియేట్ అధ్యక్షురాలిగా సుందరి, కార్యదర్శిగా ఉమా సుశీల, ఉపాధ్యక్షురాలుగా ఝాన్సీ, అంగాడ లక్ష్మి లు, ఆర్థిక కార్యదర్శిగా మేకా పద్మ, సంయుక్త కార్యదర్శిగా సత్యకేర్తి కల్చరల్ సెక్రటరీగా పోసమ్మ, ఉమెన్ ప్రొటెక్షన్ వింగ్ సెక్రటరీ గా నాగదేవి లను నియమించడం జరిగింది. అదేవిధంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నున్న గణేష్ నాయుడు, సెక్రటరీగా యాళ్ళ పండు, కాకినాడ సిటీ ఇన్‌ఛార్జ్‌గా అజహర్, సెక్రటరీగా శ్రావణి, పిఠాపురం ఇన్‌ఛార్జ్‌గా తృప్తి స్వామి, సెక్రటరీగా విజయ్, పెద్దాపురం ఇన్‌ఛార్జ్‌గా కర్రి వీర శివ, ప్రత్తిపాడు ఇన్‌ఛార్జ్‌గా రాంజీ ప్రసాద్, సెక్రటరీగా మాధవ్, రామచంద్రాపురం ఇన్ చార్జ్ గా నల్లం వీర వెంకట సత్యనారాయణ, సెక్రటరీగా జయ ప్రకాష్ లను నియమించడం జరిగింది. చేయూత కాకినాడ జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా 7వ తేదీన పిఠాపురంలో గర్భిణీ స్త్రీలకు కాన్పు సరిగ్గా జరగడానికి ఉపయోగపడేలా పోషకాహార కిట్లు పంపిణీ మరియు వారికి శ్రీమంతాలు ఏర్పాటు చేయడమైనది అని తెలియజేశారు.ఈ సమావేశంలో జొన్నలగడ్డ రాజు, దేవత రాజేష్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌కు వినతులు



రంపచోడవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి రంపచోడవరంలో తన నివాస గృహంలో గిరిజనుల సమస్యలపై ఆదివారం అర్జీలు స్వీకరించారు. వై.రామవరం మండలం, యార్లగడ్డ పంచాయతీ శేషరాయి గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు రోడ్డు సమస్యలపై ఛైర్మన్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

యార్లగడ్డ గ్రామం నుండి వయా కొమరవరం, గంగవరం మీదుగా పెరికవలస వరకు సుమారు 20 కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా వై.రామవరం నుంచి గురమంద శివాలయం వరకు రహదారి నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అంతేకాకుండా నూకలమిద్ది గ్రామం, దారలోవ గ్రామం పరిధిలోని గ్రామ సచివాలయం, పాత వాటర్ ట్యాంక్, ఆశ్రమ పాఠశాల, సమీప 5 గ్రామాలకు ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో విద్యుత్ సౌకర్యం కల్పించాల్సిందిగా దరఖాస్తు సమర్పించారు. గిరిజన ప్రజల రోడ్లు, విద్యుత్ సమస్యలను విని, అందిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఛైర్మన్ తెలిపారు.

# మార్చి 02న పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు

**– ప్రజా సమస్యల పరిష్కారానికి**
**మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి**
**– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగలి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మార్చి నెల 02 తేదీన కాకినాడ జిల్లాలో పీజీఆర్ఎ, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా స్థాయిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ అంశాలపై రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లాస్థాయి అధికారులు అందరూ విధిగా ఈ కార్యక్రమాలకు హాజరుకావాలని జిల్లాకలెక్టర్ ఆదేశించారు. అర్జీదారులు దాఖలు చేసిన తమఅర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్‌చేసి సంప్రదించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చన్నారు.

అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చుని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## హెల్మెట్ ధరించండి, ప్రాణాన్ని రక్షించుకోండి






**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల (ఎ) జాతీయ సేవా పథకం యూనిట్–2 వాలంటీర్లు మరియు 3–టౌన్ ట్రాఫిక్ సిఐ రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం కల్పన సెంటర్‌లో ట్రాఫిక్ రూల్స్ అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.
ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఆదివారం విద్యార్థినులు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపటం, ముగ్గురు ఒకటే బండి మీద ప్రయాణం చేయటం, సీటు బెల్టు ధరించకుండా వాహనం నడపడం వలన కలిగే ముప్పు వల్ల ఒక కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని, తప్పకుండా ట్రాఫిక్ నియమాలను అనుసరించాలని అవగాహన కల్పించడానికి వాలంటీర్లు కరపత్రాలను ముద్రించి వాహనదారులకు పంచిపెట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 3–టౌన్ ట్రాఫిక్ సిఐరమేష్ వాహనదారులకు కరపత్రాలను అందచేశారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై శిక్ష, జరిమానా పడుతుందని, నియమాలను పాటించాలని వాహనదారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్, జాతీయ సేవా పథక కార్యనిర్వహణాధికారి పి.సురేఖ దేవి, సిఐ రమేష్, ఎస్సై, ఇతర సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో బ్యాండ్ మేళం చిత్ర యూనిట్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని బ్యాండ్ మేళం చిత్ర యూనిట్ దర్శించుకుంది. చిత్ర దర్శకుడు సతీష్ జవ్వాజి, నటీనటులు హరీష్ రోషన్, శ్రీదేవి స్వామివారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసారు. తమ సినిమా విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని దర్శించుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

## ఛలో విజయవాడ విరమించాలి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** అంగనవాడి సిబ్బంది చలో విజయవాడ విరమించాలని టిడిపి మండల ఉపాధ్యక్షులు తోట రజిని, ప్రధాన కార్యదర్శి గుండెల నాగేంద్రలు అన్నారు. ఆదివారం ర్యాలీ గ్రామంలో అంగన్వాడిలను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేతనాల పెంపు డిమాండ్‌పై ప్రభుత్వం సానుకూల స్పందనగా ఉందని, రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్, మినీ కార్యకర్తలకు టీచర్లుగా ప్రమోషన్, పూర్తి స్థాయి వేతనాలు, 5,000 కొత్త అంగన్వాడీ సహాయకుల నియామకం కొరకు ప్రభుత్వం నిర్ణయించిన కారణంగా అంగన్వాడి సిబ్బంది చలో విజయవాడ విరమించుకోవాలని కోరారు.


సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ,
ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు,
మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# పార్కుల రక్షణతోపాటు చెత్తపైనా అవగాహన అవసరం





**– నగరంలో రోల్‌మెడల్ కాలనీగా**
**సిద్దార్దనగర్ అన్నింటీ అభివృద్ధే మాధ్యేయం**
**– తోట సుబ్రహ్మణ్యం మరియు కిషోర్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** సిద్ధార్థ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సుబ్రహ్మణ్యం ఆద్వర్యంలో కమిటీ మరియు అల్ ఇస్ వెల్ టీమ్ సంయుక్తంగా ఆదివాదం సిద్ధార్థ్ నగర్ పార్క్‌లో ఒక బహిరంగ సమావేశం నిర్వహించారు. సుమారు రెండున్నర లక్షలతో పార్క్‌ను అందంగా తీర్చదిద్దారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక శృద్ధ పెట్టాలని, మొక్కల పెంపకం మరియు నీటి సంరక్షణ వంటి అంశాలపై కూడా అవగాహాన కల్పించే కార్యక్రమాలు నిరంతరం చేపట్టాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో ముఖ్యంగా సిద్ధార్థ్ నగర్ కాలనీ లో ఉన్న అన్ని అపార్ట్మెంట్లు మరియు ఇండ్లను సందర్శించి వారికి తడి చెత్త మరియు పొడి చెత్తను గురించి మరియు కాలనీ పరిశుభ్రత మన బాధ్యతను గురించి ఒక అవగాహన కార్యక్రమమును నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అల్ ఇస్ వెల్ కిషోర్, వారి టీమ్ సభ్యులు మరియు సిద్ధార్థ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ముందుకు వచ్చి సిద్ధార్థ్ నగర్ కాలనీ నుండే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించాలని కాకినాడలో ఒక రోల్ మోడల్ కాలనీగా సిద్ధార్థ్ కాలనీని తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మొక్కలు నాటే కార్యక్రమంలో చిన్నపిల్లలు సైతం ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో మొదటగా కొన్ని మొక్కలు సిద్ధార్థ్ నగర్ పార్క్‌లో నాటారు. అనంతరం అక్కడ నుండి బయలుదేరి సిద్ధార్థ్ నగర్ రోడ్ నంబర్–7 మరియు సిద్ధార్థ్ నగర్ రోడ్ నంబర్–2 లలో ఉన్న అన్ని అపార్ట్‌మెంట్లు మరియు ఇండ్లను సందర్శించి వారికి తడి చెత్త మరియు పొడి చెత్తను గురుంచి మరియు మన కాలనీ పరిశుభ్రత మన బాధ్యతను గురుంచి అవగాహనను పెంపొందించేలా అపార్ట్‌మెంట్స్‌లో నివసిస్తున్న వారికి మరియు వాచ్మెన్ లకు కూడా వివరించారు. రానున్న రోజుల్లో నెలకి రెండు లేక మూడు కార్యక్రమములు చేపడుతు కాలనీ వాసులలో ఒక అవేర్నెస్ తీసుకుని రావడానికి మేమందరం కలిసికట్టుగా కృషి చేస్తామని సిద్ధార్థ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు అల్ ఇస్ వెల్ కిషోర్ వాగ్దానం చేసారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తోట సుబ్రహ్మణ్యం, సిద్ధార్థ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రెడ్‌క్రాస్ రాష్ట్ర కమిటీ చైర్‌పర్సన్ వై.డి. రామారావు, వైస్ ప్రెసిడెంట్స్ ప్రసాద్, గోపాల్, సెక్రటరీ రాజా, జాయింట్ సెక్రటరీలు సత్తి రవి రెడ్డి, వెంకటేష్, సలాది సత్యనారాయణ, రంగారావు, సుబ్బారావు, మూర్తి, మదన్ గోపాల్, వెంకట్రావు తదితరులు మరియు అల్ ఇస్ వెల్ ఫౌండర్ కిషోర్, గోవిందరాజు, కురెళ్ళ సూర్యనారాయణ మరియు పలువురు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథోత్సవం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆదివారం శ్రీ స్వామివారి రథోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు టికెట్ తీసుకుని స్వామివారి రథ సేవలో పాల్గొన్నారు. భక్తులు గ్రామస్తులు రథంతోపాటు రాజగోపురం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. ఈ రథోత్సవ సేవలో ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు, అర్చకులు, దామోర్ల కృష్ణారావు, ఆలయ సూపర్డెంట్, గణపతి, దేవస్థానం అధికారులు భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేట్లపాలెంలో జరిగిన సంఘటన అత్యంత దురదృష్టకరం

**– బాణాసంచా తయారీకి కఠినమైన నిబంధనలు**
**– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** శనివారం వేట్లపాలెంలో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించి అనంతరం పాత్రికేయలతో మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. వేట్లపాలెం సంఘటనలో 20 మంది చనిపోగా ఆదివారం లావరాజు అనే మరో వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. రాయవరంలో జరిగిన సంఘటనలో 10మంది చనిపోయిన అనంతరం బాణసంచా తయారీ కేంద్రాల నిర్వహణలో నిబంధనలు కఠినతరం చేయడం జరిగిందన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్ ఎస్సై, ఫైర్, లేబర్ అధికారులతో కూడిన కమిటీలను నియమించడం జరిగిందన్నారు. ఈ అధికారులు ప్రతి 3 నెలలకు ఒకసారి సంబంధిత బాణాసంచా తయారీ కేంద్రాలు తనిఖీ చేయవలసి ఉందన్నారు. కార్మిక శాఖ నుండి ఎల్‌ఈ–3 అనుమతి పొందవలసి ఉందన్నారు. అదేవిధంగా తయారీ కేంద్రం నుంచి స్టోరేజ్ పాయింటుకు 45 మీటర్లు దూరం ఖచ్చితంగా ఉండాలన్నారు. డ్రై ప్లాట్ ఫారం సాధ్యమైనంత దూరంగా ఉండాలన్నారు. బాణసంచా తయారీకి ఉపయోగించే ముడి సరుకు 15 కేజీల మించి నిలువ ఉంచకూడదని నిబంధనలో పేర్కొనడం జరిగిందని ఆయన తెలిపారు. అవిధంగా బాణసంచా తయారీ కేంద్రాల్లో కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని అన్ నేమెడ్ ఇన్సూరెన్స్ ఉండాలని స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా 488 బాణాసంచా తయారీ కేంద్రాలు ఉన్నాయని, వాటి యాజమాన్యాలు కొత్తగా రూపొందించిన నిబంధనలు సడలించాలని కోరడం జరిగిందన్నారు. అయినప్పటికీ నిబంధనలకు అనుగుణంగా ఎన్‌ఓసీ జారీ కష్టతరం చేసామన్నారు. ఈ కేంద్రంలో ఎనిమిది మంది కార్మికులకు అనుమతి పొందగా, 30 మంది



కార్మికులతో పని చేయించడం జరుగుతుందన్నారు. వీరిలో ఎక్కువగా ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన వారున్నారని పైగా వీరిలో అన్ స్కిల్డ్ కార్మికులతో యజమాని పని చేయించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ ప్రమాదం కిలోమీటరు దూరం శబ్దం వినిపించడం ప్రమాద తీవ్రతను ఊహించవచ్చన్నారు. సంఘటన జరిగిన విషయాన్ని తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎటువంటి ఎస్కార్ట్ లేకుండా, ఎటువంటి ఆర్భాటాలకు తావు లేకుండా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని, ప్రమాద జరిగిన తీరును పరిశీలించి, అనంతరం మృతుల కుటుంబాలను, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి బాధితులకు అండగా నిలవడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు రూ.20 లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించడంతోపాటు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి తెలిపారు.

ఈ సంఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి సీరియస్‌గా తీసుకోవడం జరిగిందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులను ఆదేశించారన్నారు. యాజమాన్యం ఆస్తులను జప్తు చేసి, బాధితులకు అందజేస్తామని ముఖ్యమంత్రి పేర్కొనడం జరిగిందని మంత్రి సుభాష్ తెలిపారు. దేశంలోని ఎక్కువగా బాణాసంచా తయారీ జరుగుతున్న శివకాశికి రాష్ట్రం నుండి ఒక బృందాన్ని పంపి అక్కడ వారు తీసుకుంటున్న రక్షణా చర్యలను పరిశీలించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# అంగన్వాడీ ఉద్యోగులు ఛలో విజయవాడ విరమించాలి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** వేతనాల పెంపు డిమాండ్‌పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్, మినీ కార్యకర్తలకు టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని, పూర్తి స్థాయి వేతనాలు, 5,000 కొత్త అంగన్వాడీ సహాయకుల నియామకం కొరకు ప్రభుత్వం నిర్ణయించిన కారణంగా విరమించుకోవాలని రావులపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ కోరారు. ఆదివారం రావులపాలెంలోని క్లస్టర్ ఇంఛార్జి గుత్తుల పట్టాభి రామారావు, కాసా సాగర్, గ్రామ పార్టీ అధ్యక్షులు సరిపెళ్ల శ్రీనివాస్ రాజు, సాధనాల శ్రీను, మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శి దొడ్డి పట్ల నాగచంద్ర, వాసా మల్లి లతో కలిసి వేదిరేశ్వరం గ్రామంలో అంగన్వాడీలను కార్యకర్తలను కలిసి విజ్ఞప్తి చేశారు. మీరు విజ్ఞప్తి పట్ల వారు సానుకూలతను వ్యక్తం చేశారని వారి పేరు కొన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని అన్ని డిమాండ్లకు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కొంత సమయం పట్టవచ్చు అని, అప్పటివరకు కొద్ది ఓపికతో అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని వారు కోరారు.

## చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది

**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందిని, గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందిని, అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టిందిని, అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్‌ఫోన్లు అందించిందని, ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిందిని, రాష్ట్ర వ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తోందని, ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించనుంది అని, అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనుందిని, అంగన్వాడీలు ప్రతి పాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందిని, వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందిని వనమాడి కొండబాబు పేర్కొన్నారు.

# వేట్లపాలెం బాణాసంచా దుర్ఘటన బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం




**– బాధితుల ఇళ్ల వద్దే రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కులు స్వయంగా అందజేసిన మంత్రి కందుల దుర్గేష్**

**– మీ ఇంట్లో బిడ్డగా అండగా ఉంటామంటూ బాధిత కుటుంబాలను ఓదార్చిన మంత్రి కందుల దుర్గేష్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వేట్లపాలెం గ్రామంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.

వారిని చూసి మంత్రి దుర్గేష్ చలించిపోయారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున ప్రకటించిన ఎక్స్ గ్రేషియా చెక్కులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ జనసేన పార్టీ ఇంచార్జి మరియు డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబులతో కలిసి అందించారు. గాలిలో కలిసిన ప్రాణాలు, గుండె కోత మిగిల్చిన విషాదంతో ఆ కుటుంబాల కళ్లల్లో గూడుకట్టుకున్న శోకాన్ని చూసి మంత్రి కందుల దుర్గేష్ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ప్రమాదంలో మరణించిన సామర్లకోటకు చెందిన దర్శిపాటి నాని (38), ఏడిద సంపత్ కుమార్ (25), జి.మేడపాడు గ్రామానికి చెందిన గంపల మంగ (43), గంపల నాగరాజు (45), గూడపర్తికి చెందిన మందపల్లి చిన్ని (44), గొడత మహేష్ (41), గొడత వీరవెంకట రమణ (48), కడింపల్లి ధనరాజు (55), పెద్దబ్రహ్మదేవంకి చెందిన మకర రాఘవమ్మ (55) ల కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయ చెక్కులను అందించారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వారి గ్రామంలో సభ్యుల ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్న భరోసా కల్పించారు. వారిని ఆప్యాయంగా దగ్గరకు తీసి ఓదార్చారు. పోయిన మనుషులను వెనక్కి తీసుకురాలేం కానీ ఆ కుటుంబాలు రోడ్డున పడకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని చెబుతూ వారి తరపున కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని, మీ ఇంట్లో ఒక బిడ్డగా, మీ అన్నదమ్ముడిగా తానున్నాను.. తమ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని బరువెక్కిన గుండెతో మంత్రి కందుల దుర్గేష్ చెక్కులు పంపిణీ చేయడం పలువురిని కంటతడి పెట్టించింది. కేవలం చెక్కులు ఇచ్చి వెళ్లడం కాకుండా, ప్రతి ఇంటి లోపలికి వెళ్లి వారి కష్టసుఖాలను మంత్రి దుర్గేష్ అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను విచారించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు, కూటమి కార్యకర్తలు పాల్గొని బాధితులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కాకినాడలో ఘనంగా జరిగిన శ్రీ గౌర పూర్ణిమ మహోత్సవం

**– హరినామంతో మార్మోగిన నగరం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. శ్రీ చైతన్య మహాప్రభు వారి అవతార మహోత్సవమైన శ్రీ గౌర పూర్ణిమ సందర్భంగా హరే కృష్ణ మూవిమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన భవ్య నగర సంకీర్తన కార్యక్రమం ఆదివారం అత్యంత ఘనంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగింది. సాయంత్రం 5 గంటలకు సర్పవరం వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రారంభమైన ఈ సంకీర్తన యాత్రలో వందలాది మంది భక్తులు, నగరవాసులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. మృదంగాలు, కర్తాలు, హార్మోనియం నాదాలతో హరినామ ఘోషలు నగరమంతా మార్మోగించాయి. భక్తుల ఆనంద నృత్యాలు, "హరే కృష్ణ" మహామంత్ర జపంతో వాతావరణం ఆధ్యాత్మికంగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరే కృష్ణ మూవ్మెంట్, విశాఖపట్నం అధ్యక్షులు నిత్యానందు భక్త దాస భక్తులకు ఆశీర్వచనం అందించారు. గౌరాంగ మహాప్రభువు కరుణ, ప్రేమ మరియు భక్తి సందేశాన్ని ప్రతి ఇంటికి చేర్చాలని ఆయన పిలుపునిచ్చారు. సంకీర్తన యాత్ర రమణయ్యపేట కూరగాయల మార్కెట్, సీతారామ ఆలయం, ఐఎంఏ హాల్, స్టేడియం రోడ్ మార్గంగా సాగి, జయేంద్ర నగర్ పార్క్ సమీపంలోని హరే కృష్ణ మూవ్మెంట్ టెంపుల్ వద్ద ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మహాప్రభువారి ఆరతి, హరినామ సంకీర్తన, ప్రసాద వితరణతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి భక్తునికి, సహకరించిన నగరవాసులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా సిపిఐను తీర్చిదిద్దుతాం

**– 'గడపగడపకు సిపిఐ' కార్యక్రమంలో తాటిపాక మధు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో బలమైన వామపక్ష రాజకీయ శక్తిగా భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ను తీర్చి దిద్దుతామని ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని దీనికి ప్రజలు ఆర్థికంగా అహర్దికంగా సహాయ సహకారాలు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 11 గంటల నుండి స్థానిక రెల్లిపేట మున్సిపల్ కార్మికులు నివసిస్తున్న ప్రాంతాల నుండి గడపగడపకు సిపిఐ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అక్కడ నుండి రెండు వార్డులు 15, 16 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వారి వద్ద నుండి పార్టీ ఉద్యమానికి విరాళాలు అడగడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ మార్చి ఒకటి నుండి 15వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా గడపగడపకు సిపిఐ పేరుతో ప్రజల వద్దకు వెళుతున్నామని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కాకినాడలో జరిగిన రాష్ట్ర సమితి సమావేశాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలని మెడికల్ మాఫియా అరికట్టాలని అవినీతి వ్యతిరేకంగా భూ మైనింగ్ మద్యం మాఫియాలపై వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని తీర్మానాలు చేసామని, ఆ నిర్ణయాలలో భాగంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కాకినాడలో ఉన్న 50 వార్డులతో పాటుగా సామర్లకోట, పిఠాపురం, జగ్గంపేట, ఏలేశ్వరం, ఉప్పాడ, కొత్తపల్లి ప్రాంతాల్లో గడప గడపకూ సీపీఐ కార్యక్రమం జరుగుతుందని మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బిలి శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏ.భవాని, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మెర్లపాలెంలో ఉచిత వైద్య శిబిరం




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని మెర్లపాలెం గ్రామంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్వస్థ క్లినిక్ ద్వారా డాక్టర్ శిరీష ధోనిపాటి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అన్ని రకముల టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ, కొత్తపేట నియోజకవర్గ ఎం.ఎస్.పి అధ్యక్షుడు కాపా నాగరాజు మాదిగ, నాయకులు ముప్పిడి పండు, లకారపు చంద్రశేఖర్, నేకూరి కృష్ణ, కొల్లి కృపావరం, లంక ప్రేమ్ కుమార్, యార్లగడ్డ కిషోర్, పోసిపోయిన రాజు, హాస్పిటల్ స్టాఫ్ తవిటిక సురేష్, కొమ్మర శిరీష, బ్లెస్సి, కె.గణేష్ పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు సాగిద్దాం

**– సిపిఎం అమరవీరుల సంస్మరణ సభలో నివాళి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు సాగించాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం కాకినాడ సుందరయ్య భవన్‌లో అమరవీరుల సంస్మరణ సభ సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు అధ్యక్షతన జరిగింది. స్వాతంత్ర్య సమర యోధుడు, ఉమ్మడి తూర్పు గోదావరి సిపిఎం తొలి జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ ఇసుగంటి నారాయణ రావు చిత్రపటానికి కె.వీరబాబు, సి.వెంకట్రావు, స్వాతంత్ర్య సమర యోధుడు, కార్మికోద్యమ నేత సిపిఎం జిల్లా కార్యదర్శిగా పనిచేసిన జి.ఎస్. బాలాజీ దాస్ చిత్రపటానికి నాగాబత్తుల సూర్యనారాయణ, ఎం.ఎ. స్వామిలు, కాకినాడ నగరంలో ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత, పార్టీలో విశిష్ట సేవలందించిన గుండపు చిట్టియ్య మాస్టారు చిత్రపటానికి మలక వెంకటరమణ, అర్జునరావు లు, సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యుడుగా, సిఐటియు జిల్లా అధ్యక్షుడుగా పనిచేసిన బి.బి.నాయుడు చిత్రపటానికి మేడిశెట్టి వెంకటరమణ, మలక నాగలక్ష్మిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో నేటి తరం పార్టీ కార్యకర్తలు ప్రజా ఉద్యమాలు సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. వేణు, పి.సూర్యారావు, వి.శ్రీనివాస్, జి.రామలక్ష్మి, టి.రాణి,జి.ప్రసాద్,పి.సత్యం,విమల, సిహెచ్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## వేట్లపాలెం క్షతగాత్రులకు వైయస్ఆర్ సీపీ పరామర్శ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బర్నింగ్ వార్డులో క్షతగాత్రులను వైఎస్సార్సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, పెద్దాపురం కోఆర్డి నేటర్ దవులూరి దొరబాబు తదితరులు పరామర్శించారు. ఈ సంద ర్భంగా కన్నబాబు మాట్లాడుతూ వేట్లపాలెం ఘటన దురదృష్టకరం. .బాధితులకు అధికారులు, ప్రభుత్వం చేస్తున్న సహాయ చర్యలకు తోడ్పాటుగా ఉండాలని మాజీ సీఎం వైయస్ జగన్ మమ్మల్ని ఆదేశం చారు. మృతుల కుటుంబాలకు ,క్షతగాత్రులకు వైయస్ఆర్ సీపీ అండగా ఉంటుంది అని తెలిపారు. వేట్లపాలెం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఒక పాలసీని తీసుకురావా లన్నారు. గత వైయస్ఆర్ సీపీ పాలనలో పరిశ్రమల్లో ప్రమాదాల నిరోధానికి సేఫ్టీ ఆడిట్ ను మాజీ సీఎం వైయస్ జగన్ తీసుకువచ్చారన్నారు. నిరంతరం ప్రమాదకర పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. క్షతగాత్రులకు ప్రభుత్వం మెరుగైన వైద్య సహాయం అందించాలి, ఖర్చు ఎంతైనా భరించాలి అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# సాంస్కృతిక వైభవాన్ని కలిగిన తెలుగు భాష తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక








**– రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్**
**– మూడవ ప్రపంచ తెలుగు మహాసభకు పలువురు ప్రముఖులు హాజరు**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** సుదీర్ఘ చరిత్రను, మహోన్నత సాహిత్య సంపదను, అద్భుతమైన సాంస్కృతిక వైభవాన్ని కలిగిన తెలుగు భాష తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీకని, దేశ భాషలందు తెలుగు లెస్స రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. స్థానిక కిమ్స్ ప్రాంగణము నందు గోదావరి గ్లోబల్ యూ నివర్సిటీ, కిమ్స్ సంయు క్తంగా అధినేత చైతన్య రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మూడవ ప్రపంచ తెలుగు మహాస భలలో రెండో రోజైన ఆదివారం గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ప్రపంచం నలుమూలల నుండి విచ్చేసిన తెలుగు వారందరికీ, హృదయ పూర్వక వందనాలు తెలిపారు. ఈ మూడవ ప్రపంచ తెలుగు మహా సభల వేదికపై మీ ముందు ప్రసంగించడం గొప్ప గౌర వం ఆనందంగా భావిస్తున్నానన్నారు. దేశభాష లందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణదేవరాయలు మా టలు ఈనాటికి మనకు స్ఫూర్తిని నింపుతున్నాయన్నారు.. అమృత భాష తెలుగని మన సంస్కృతి సాంప్రదా యాలను గుర్తు చేస్తుందన్నారు. నేటి ఆధునిక యుగంలో తెలుగు భాష ప్రాచుర్యం పొందుతూనే ఉందన్నారు తెలుగు భాష ను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భావితరాలు తెలుగు భాష సంస్కృతిని ఔన్నత్యాన్ని విలువలను కాపాడడానికి ముందడుగు వేయాలన్నారు. నిర్బంధంగా కన్నడ భాషను కర్ణాటకలో బోధిస్తున్నారని అదేవిధంగా మనకు తెలుగు భాషలో విద్యాబోధన డిగ్రీ స్థాయి వరకు జరగాల్సిన అవసరం ఉందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు, నృత్యాలు, సంగీతం, జానపద కళలు ప్రపంచానికి తెలుగు వైభవాన్ని తెలియజేస్తున్నాయన్నారు. ఈ మహాసభలు ఆ సంప్రదాయాల ప్రదర్శనకు, సాహిత్య చర్చలకు, పరిశోధనలకు, యువతలో చైతన్యం కలిగించేందుకు ఒక ఉత్తమ వేదికగా నిలుస్తాయని నమ్ము తున్నానన్నారు. ఈ మహాసభలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక అభినం దనలు తెలియజేస్తూ, ప్రపంచ తెలుగు సమాజం మరింత ఐక్యంగా, సృజనాత్మకంగా ఎదగాలని ఆకాం క్షిస్తున్నానన్నారు. చైతన్య రాజు ప్రసంగిస్తూ ఈ సభల ద్వారా ఒకటో తరగతి నుండి డిగ్రీ వరకు తెలుగు మాధ్యమంలో విద్యనభ్యసించిన వారికి ఉద్యోగ అవకాశాల కల్పనలో 10శాతం రాయితీ కల్పించాలని, రెండవది ఒకటో తరగతి నుండి డిగ్రీవరకుమాతృభాషనుబోధించాలనితీర్మానించామన్నారు. ఈకార్యక్రమంలో విజయనగరం ఎంపీ అప్పలనాయుడు స్థానిక శాసనసభ్యులు ఆనందరావు, కె.రవి కిరణ్ వర్మ, కె.శశి వర్మ, నిర్వాహకులు పాల్గొన్నారు.

# మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యం -సీఐ నరసింహమూర్తి



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** పోలీసు వ్యవస్థలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ ప్రభుత్వాలు చట్టాలు రూపొందించినట్లు అడ్డతీగల సీఐ నరసింహమూర్తి తెలిపారు. ఆదివారం ఏజెన్సీ మండల కేంద్రమైన అడ్డతీగలలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా అడ్డతీగల సర్కిల్ పరిధిలోని సిబ్బందితో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అడ్డతీగల దేవి గుడిసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలను వివరించారు. మహి ళలకు అన్నివేళలా భద్రత కల్పిస్తామని ఎటువంటి సమస్య వచ్చినా పోలీస్ శాఖను సంప్రదించవచ్చని సూచించారు. ర్యాలీ అనంతరం అడ్డతీగల సెంటర్లో మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అడ్డతీగల ఎస్సై వినోద్‌తో పాటు గంగవరం ఎస్సై వెంకయ్య స్థానిక మహిళా సిబ్బంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినిలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 3న చంద్ర గ్రహణంతో శ్రీవారి ఆలయం మూసివేత





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలం ఐ.పోలవరంలోని గోవిందగిరిపై తిరుమల తిరుపతి దేవస్థానములు వారి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చంద్ర గ్రహణం సందర్భంగా ఈనెల 3వ తేదీన ఆలయం మూసివేత భక్తులు గమనించాలని ఆలయ అర్చకులు పార్థు స్వామి, మణికంఠ స్వామి తెలియజేశారు. చంద్రగ్రహణం కారణంగా 2026 మార్చి 3వ తేదీ (మంగళవారం) నాడు గోవిందగిరిపై శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంను ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు మూసివేయడం జరుగుతుందన్నారు. మార్చి 3వ తేదీ సాయంత్రం 3.20 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 6.47 గంటలకు పూర్తవుతుందన్నారు. సంప్రదాయం ప్రకారం గ్రహణానికి 6 గంటల ముందుగా ఆలయ తలుపులు మూసివేయడం జరుగుతుందని, సాయంత్రం 7.30 గంటలకు ఆలయ తలుపులు తిరిగి తెరిచి, ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహించిన అనంతరం రాత్రి 8.30 గంటల నుండి భక్తులకు శ్రీవారి దర్శనం పునఃప్రారంభం చేయబడుతుందన్నారు. చంద్రగ్రహ ణం కారణంగా మార్చి 3వ తేదీన నిర్వహించాల్సిన కార్యక్రమాలు అన్నీ రద్దు చేసారని, కాబట్టి భక్తులం దరూ ఈ విషయాన్ని గమనించి తమ దర్శన, యాత్ర ప్రణాళికలను అనుగుణంగా సర్దుబాటు చేసుకోవాలని ఆలయ అర్చకులు పార్థు స్వామి, మణికంఠ స్వామి, ఈ రూప్ సాయి, ఢిల్లీ ప్రసాద్ టెంపుల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. భక్తులు ఈ విషయం గమనించి సహకరించాలని తి.తి.దే గోవిందగిరి శ్రీవారి సేవా బృందం కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి విజ్ఞప్తి చేసారు.

3న బాపనమ్మ అమ్మవారి ఆలయం మూసివేత.. రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామ సమీపంలోని శ్రీ గడి బాపనమ్మ అమ్మవారి దేవస్థానం ఈ నెల 3వ తేది మంగళవారం చంద్రగ్రహణం సందర్భముగా ఉదయం దర్శనములు, నిత్య కైంకర్యాలు నిర్వహించి అనంతరం ఉదయం 11:00 గంటలకు ఆలయం మూసి వేస్తామని ఆలయ అధికారులు పేర్కొన్నారు. తిరిగి ది 04-03-2026 బుధవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం. 7:00 గంటల నుండి భక్తులకు శ్రీ అమ్మవారి దర్శనానికి అనుమతి ఇస్తారని ఆలయ అర్చకులు బత్తిన రామకోటేశ్వరరావు, ఆలయ అధికారి సత్యరమేష్, ఆలయ కమిటీ చైర్మన్ కుంజం బాపన్న దొర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం

**- పాల్గొన్న భక్తులు**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కార్యాలయ వర్గాలు తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా వారు తెలిపారు.

## జిందాల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ పరిశీలన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, ఆనూరు – రామేశంపేట పరిధిలో గల నిర్మాణ దశలో ఉన్న జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌తో కలసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వేట్లపాలెం ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

**- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామంలో బాణాసంచా తయారీ కేంద్రంలో ఆదివారం సంభవించిన పేలుళ్లలో మృతి చెందిన కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ. 20 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, డిసిసిబి అధ్యక్షులు, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల బాబుతో కలిసి స్వయంగా బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి చెక్కులు అందజేశారు.

# అంగన్వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం



- ఎమ్మెల్యే శిరీష దేవి

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. ఈ మేరకు ఆమె ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టిందని స్పష్టం చేశారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్ ఫోన్లు అందించినట్లు పేర్కొన్నారు. ఈ స్మార్ట్ ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలుఅందుతున్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితమే అని తెలిపారు.ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసినట్లు పేర్కొన్నారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లోనే రూ.20 కోట్లు కేటాయించినట్లు అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచిందన్నారు. అంగన్వాడీ సెంటర్‌కు టీవీ ,ఆర్వోలు,టాయిలెట్ సౌకర్యం, టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజులు సెలవులు, ఆటవస్తువులు,పాఠాలు చెప్పడానికి వీలుగా చార్టులు," ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇచ్చామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్గా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించనుంది. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనుందన్నారు.అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించింది.వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ,ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రతినెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్ళిందని తెలిపారు.వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు ఇంకా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉందని ఎమ్మెల్యే శిరీష భాస్కర్ పేర్కొన్నారు.అంగన్వాడీలు కూటమి పార్టీలుపై నమ్మకం ఉంచి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆమెకోరారు.

# సోమవారం 'మీకోసం', రెవెన్యూ క్లినిక్ యథావిధిగా నిర్వహణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సోమవారం (2.3.2026) జిల్లా కలెక్టర్ కార్యాలయంలో "మీకోసం" కార్యక్రమం (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) మరియు రెవెన్యూ క్లినిక్ యథావిధిగా నిర్వహించబడనున్నట్లు జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

అర్జీదారులు తమ అర్జీలను వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి తదితర వివరాల కోసం 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) కు నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ సూచించారు. వాట్సప్ నెంబర్ 95523 00009 ద్వారా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్ మరియు మండల స్థాయిలలో కూడా "మీకోసం", రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఆర్డీవో లు, తహశీల్దార్లు తమ ప్రధాన కార్యాలయాల నుంచి హాజరై ప్రజల అర్జీలను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని వెల్లడించారు. గ్రామ స్థాయిలో కూడా అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని పేర్కొన్నారు.

# బాణాసంచా పేలుడు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి


జగ్గంపేట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం వేట్లపాలెం-మేడపాడు గ్రామాల మధ్య పంట పొలాల్లో అడబాల నాని ఏర్పాటు చేసిన "సూర్య శ్రీ ఫైర్ వర్క్స్"లో శనివారం మధ్యాహ్నం జరిగిన విషాదకర పేలుడు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన ప్రతి కుటుంబానికి తక్షణమే రూ.1 కోటి పరిహారం ప్రకటించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు ఉచితంగా అందించి, ప్రతి బాధితుడికి రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలనన్నారు.

ఇప్పటికే 18 మంది మృతదేహాలు చల్లా చెదిరి ముక్క ముక్కలుగా గాల్లో తేలియాడాయని పూర్తిగా ఇంకా ఎంతమంది ఉన్నారో అంచనాకి రాలేకపోతురన్నారు. అనుమతులు, భద్రతా ప్రమాణాలు, అగ్ని ప్రమాద నియంత్రణ చర్యలు ఏమాత్రం పాటించకుండా పంట పొలాల మధ్య ఇలాంటి ప్రమాదకర ఫైర్ వర్క్స్ యూనిట్లు నడపడం ఘోర నిర్లక్ష్యం అని ఆయన మండిపడ్డారు. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాకుండా, కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టిన చర్యగా భావించాల్సి వస్తుందని



పేర్కొన్నారు. అందువల్ల ఈ ఘటనకు బాధ్యులైన యాజమాన్యంపై కేవలం నిర్లక్ష్యానికి సంబంధించిన కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అనధికార, భద్రతా ప్రమాణాలు లేని ఫైర్ వర్క్స్ యూనిట్లను పూర్తిగా రద్దు చేసి, రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తు కమిటీ నియమించి, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జుత్తుక నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా గోగులమ్మ తీర్థం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని, మహేంద్రవాడ గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ గోగులమ్మ, భూలోకమ్మ అమ్మవార్ల తీర్థ, జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఏటా నిర్వహించే ఈ ఉత్సవాలకు గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. యుద్ధ మహోత్సవ సందర్భంగా గోగులమ్మ, భూలోకమ్మ అమ్మవార్లను ప్రత్యేక ఆభరణాలు, పుష్ప మాలలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారు రౌద్ర స్వరూపిణిగా ఉంటూనే భక్తులపై కరుణాకటాక్షాలు కురిపిస్తున్నట్లుగా ఉన్న విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఉదయం నుండే భక్తులు క్యూ లైన్లలో వేచి ఉండి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ముఖ్యంగా మహిళలు పసుపు, కుంకుమలు, సారెను సమర్పించారు.ఆలయ ప్రాంగణం భజనలు, డప్పు వాయిద్యాలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.?మహేంద్రవాడ గ్రామ ప్రజలు గోగులమ్మ తల్లిని తమను కాపాడే రక్షక దేవతగా నమ్ముతారు. గ్రామంలో ఎటువంటి అరిష్టాలు జరగకుండా, అందరూ క్షేమంగా ఉండాలని, పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఈ సంబరాలను ఒక పండుగలా జరుపుకోవడం ఇక్కడి ఆనవాయితీ.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి,మేజర్‌న్యూస్ : అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, అనపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం అనపర్తి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.అనపర్తి గ్రామంలో ఎర్రకాలువ వంతెన నుండి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి టెంపుల్ (వీర్రాజు మామిడి) వరకు 80 లక్షల వ్యాయంతో నిర్మాణ తలపెట్టిన బిటి రోడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు. అట్లే గ్రామంలో శ్రీరామారెడ్డి జడ్పీ బాయ్స్ హైస్కూల్ లో 35 లక్షల వ్యయంతో నిర్మించబోవు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుని వెళుతుందని, అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, కూటమి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జడ్డంగిలో మహిళా సాధికారత వారోత్సవాల ర్యాలీ





**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి గ్రామంలో ఘనంగా మహిళా సాధికారత వారోత్సవ ర్యాలీ స్థానిక ఎస్సై చిన్న బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ ర్యాలీలో విద్యార్థినులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల హక్కులు, భద్రత, సమానత్వం మరియు సాధికారతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఎస్ఐ చిన్న బాబు అన్నారు. ఈ సందర్భంగా మహిళలపై జరిగే నేరాల నివారణ, సైబర్ మోసాలపై జాగ్రత్తలు, విద్య మరియు స్వయం ఉపాధి అవకాశాల ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకొని, ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# అంగన్వాడీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**– గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంలోనూ..**
**ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు**
**– 9 నెలల పాలనలోనే అంగన్వాడీల గ్రాట్యుటీ కల సాకారం**
**– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరుద్యోగుల సంక్షేమానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. ఆదివారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని, వారు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి నేడు రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంత క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, నిలకడగా ప్రతి నెలా ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగులకు కొండంత భరోసాగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు.

**చరిత్రలో తొలిసారి ఆ ఘనత చంద్రబాబుదే:**

అంగన్వాడీల వేతనాలను చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రెండుసార్లు పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో ఇప్పటికే 9 డిమాండ్లను పరిష్కరించామని తెలిపారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.

**గ్రాట్యుటీ కల సాకారం.. మినీ కేంద్రాల అప్‌గ్రేడ్:**

ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూస్తున్న గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం కేవలం 9నెలల్లోనే నిజం చేసిందన్నారు. దీనికోసం 2025 బడ్జెట్‌లో రూ.20కోట్లు కేటాయిం చామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, ఇందులో భాగంగా మినీ కార్యకర్తలకు టీచర్లుగా పదోన్నతి కల్పించి పూర్తి వేతనం అందిస్తామని ప్రకటించారు. కొత్తగా 5,000 మంది సహాయకులను (హెల్పర్స్) నియమిస్తామన్నారు. అలాగే టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజులు సెలవులు మంజూరు చేశామని మంత్రి వివరించారు.

డిజిటల్ సేవలు:

అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రత్యేకంగా రూ.86.68 లక్షలు విడుదల చేశామన్నారు. కేంద్రాలకు టీవీలు, ఆర్‌ఓ ప్లాంట్లు, టాయిలెట్ సౌకర్యం, పిల్లల కోసం ఆట వస్తువులు, విద్యా బోధనకు చార్టులు, ఇండక్షన్ స్టవ్‌లు, నాణ్యమైన వంట పాత్రలు సమకూర్చామన్నారు. రూ.75 కోట్ల వ్యయంతో 58,204 మంది వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5జి స్మార్ట్‌ఫోన్లు అందించామన్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సేవలు మరింత వేగంగా, సమర్థవంతంగా అందుతున్నాయని, ఫలితంగా కేంద్రాల్లో హాజరు శాతం 70 నుంచి 96 శాతానికి పెరిగిందని ఇది కూటమి పాలన పారదర్శకతకు నిదర్శనమని మంత్రి సుభాష్ వెల్లడించారు.

## అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** నిత్య అన్నదాన పథకానికి సికింద్రాబాద్, తిరుమలగిరికి చెందిన గుంటూరి గంగాధర శాస్త్రి, సీతమ్మ, వారి కుటుంబ సభ్యులు రూ.1,01,116 లు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లు స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 9 గంటలకు ఆలయం మూసివేసి మరలా బుధవారం సంప్రోక్షణ నిర్వహించి 6 గంటల నుండి భక్తులకు దర్శనాలు అనుమతిస్తామని తెలిపారు.

## విద్యార్థునులతో ర్యాలీ చేసిన పోలీసులు





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోలవరం(రంపచోడవరం) జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమెన్ ఎంపవర్మెంట్ వీక్‌లో భాగంగా విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. రంపచోడవరం ఎస్ఐ వెంకటరావు,వారి సిబ్బందితో కలిసి ఉమెన్ ఎంపవర్మెంట్ వీక్‌లో భాగంగా విద్యార్థునులతో రంపచోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం మానవహారం చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటరావు మాట్లాడుతూ మహిళల రక్షణ, వారికి సంబం ధించి పోలీసులుతీసుకుంటున్న చర్యలగురించి వివరించ డం జరిగింది.కాగా రంపచోడవరం ఎస్ఐ వెంకటరావు పోలీసులు రంపచోడవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బోర్నగూడెం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంట్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. అలాగే రికార్డులు లేని వాహనాలను గుర్తించి, మూడు వాహనాలను సీజ్ చేయడం జరిగింది.

## అక్రమంగా మద్యం బాటిల్స్ కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

**– పది మద్యం బాటిల్స్ సీజ్ – ఎస్సై శివకుమార్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో బెల్ట్ షాపుపై దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన పది మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై శివకుమార్ తెలిపారు.జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, రంపచోడవరం ఇంచార్జ్ ఏఎస్పీ బొద్దు హేమంత్, రాజవొమ్మంగి సి ఐ శ్రీ గౌరీ శంకర్ ఆదేశాల మేరకు తాళ్ళపాలెం గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న షాపు పై రైడ్ చేసి 10 (180ఎంల్ ) మద్యం బాటిల్స్ పట్టుకొని, ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## కంప్యూటర్ ఆపరేటర్ భవానీకి సీమంతం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి వ్యవసాయ సహకార పరపతి సంఘంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుచున్న సింగిరెడ్డి భవానీకి సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్ ఆధ్వర్యంలో ఘనంగా సీమంతం కార్యక్రమం నిర్వహించారు. భవాని గర్భిణి కావడంతో ఆమెకు సొసైటీ ఆఫీసులో ప్రజాప్రతినిధులు, అధికారులు సీమంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, ఏఎంసిచైర్మన్ లోత లక్ష్మణరావు, సీఈఓ గోపాలకృష్ణ, సహాయ కార్యదర్శి అప్పారావు, శ్రీను, ప్రసాద్, వరద సత్తిబాబు పాల్గొన్నారు .

## శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజప్ప



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తొలి తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు, దేవస్థాన ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి లు పర్యవేక్షణలో వేదపండితులు స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, దేవస్థాన సిబ్బంది, పలువురు టిడిపి నాయకులు, తదితరులు ఉన్నారు.

## పోలవరం జిల్లాలో ఉన్న మేజర్ సమస్యలు సీఎం దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే శిరీష దేవి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** కొత్తగా ఏర్పడిన పోలవరంజిల్లాలో ఉన్న పలు మేజర్ సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి లిఖితపూర్వకంగా అందజేసినట్లు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవి తెలిపారు. శనివారం మండలంలోని ఉర్లాగులపాడు గ్రామంలో కిడ్నీ సమస్య బాధితులను పరామర్శించడానికి వచ్చిన ఆమె స్థానిక విలేకరులకు తెలిపారు. మండలంలో ప్రధానంగా ఇరిగేషన్ అభివృద్ధి పనులు, అలానే కిర్రాబ్బు వద్ద ఆనకట్ట నిర్మించాలని, 15 ఏళ్ల నుండి పెండింగ్లో ఉన్న రోడ్లు క్లియరెన్స్ తీసుకుని రోడ్లు మంజూరు చేయాలని, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి సదుపాయం కల్పించాలని, జడ్డంగి వాటర్ ఫాల్స్ వద్ద పర్యాటక ప్రాంతం చేయాలని, అలానే పురాతన చరిత్ర కలిగిన జడ్డంగి శివాలయం అభివృద్ధి చేయాలని, జిల్లాలో ఆరోగ్య సమస్యలు, నెట్ సిగ్నల్స్ ప్రాబ్లమ్స్ లేకుండా సెల్ టవర్ లు ఏర్పాటు చేయాలని, దేశంలో ఎక్కడా లేని విధంగా 12 మండలాలను ఒక జిల్లాగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అలాంటి జిల్లాకు పూర్తిస్థాయి అధికారులు అలానే పక్కా భవనాలు త్వరితగతిన పూర్తిచేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయాలని, స్లిప్ట్ ఆప్స్ను వల్ల చాలామందికి రేషన్ కార్డులు లేవని, హైవేలో లైట్లు లేక రాత్రులందు ప్రమాదాలు జరుగుతున్నాయని, అలానే పశువులు రోడ్లమీద ఉండడంవల్ల ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని, ఏజెన్సీకి గండి పోచమ్మ నుండి వాటర్ సప్లై ఇవ్వాలని ఈ మేరకు 15,20 అర్జీలు సీఎం చంద్రబాబు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు చేసే బూటకపు మాటలు పుకార్లు నమ్మవద్దని వాస్తవాలు గ్రహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.